'వెలిగొండ' నిర్వాసితుల ఆర్తనాదాలు

- ఉపాధి కోల్పోయి రోడ్డున పడిన 700 కుటుంబాలు
- తాత్కాలిక గుడారాల్లో బతుకీడుస్తున్న ముంపు బాధితులు
- హామీలే తప్ప కన్నెత్తి చూడని ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో, మార్కాపురం

నిర్వాసితులకు అన్ని విధాలా ఆదుకుంటామని, అండగా ఉంటామని, పునరావాస చర్యలు తీసుకుంటామని వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం సందర్భంగా ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయి. ప్రాజెక్టులోకి నీరు వస్తోందని చెప్పి, ముంపునకు గురయ్యే గ్రామ ప్రజలను అధికారులు హుటాహుటిన ఖాళీ చేయించారు. అయితే, సరైన పునరావాసం కల్పించకపోవడంతో నిర్వాసితులు చెట్టుకొకరు, పుట్టకొకరు అన్నట్టుగా చెల్లాచెదురయ్యారు. ఒకప్పుడు కలిసిమెలిసి ఉన్నవారు, ఇప్పుడు తాము ఎక్కడ ఉన్నామో ఫోన్లలో మాట్లాడుకుంటూ పరామర్శించుకోవడమే తప్ప, ఒకరినొకరు కలుసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ ఇళ్లను, సాగు భూములను త్యాగం చేసిన 7,300 మంది నిర్వాసితులకు ఇప్పుడు తలదాచుకోవడానికి నిలువ నీడ కరువైంది. దీంతో, తమకు తెలిసిన బంధువుల ఇళ్లల్లో సామగ్రిని భద్రపరిచి, పురుషులు బయటకు వస్తున్నారు. మార్కాపురం పరిసర ప్రాంతాలలో ఎలాంటి ఉపాధి అవకాశాలూ లేకపోవడంతో స్థానిక హోటళ్లలోనే తింటూ పనుల కోసం రోడ్లపై తిరుగుతున్నారు. మరోవైపు, ముంపు గ్రామాల్లోని బోరు బావుల కింద సాగు చేసిన పంటలు చేతికందక, అటు ఉపాధి పనులు దొరక్క నిర్వాసిత కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నాయి. నిర్వాసిత యువతకు రూ.రెండు లక్షల పరిహారం ఇచ్చామంటూ కంటి తుడుపు చర్యగా గత ఆదివారం ప్రభుత్వం జి.ఓ. జారీ చేసింది.

భూతపాటి సాల్మన్ కుటుంబం

టార్పాలిన్లతో గుడిసెలు

నిర్వాసితులకు ఒన్‌టైం సెటిల్‌మెంట్ కింద రూ.12.50 లక్షల ప్యాకేజీ ప్రకటించినప్పటికీ, ఇంకా వెయ్యి మందికి అందాల్సి ఉంది. అధికారులు ముంపు గ్రామాలను ఖాళీ చేయించడంతో సర్వస్వం కోల్పోయిన సుమారు 700 కుటుంబాలు పునరావాస కాలనీల్లో ప్లాస్టిక్ టార్పాలిన్లతో తాత్కాలిక గుడిసెలు, గుడారాలు వేసుకుని బతుకు వెళ్లదీస్తున్నాయి. రోడ్లపై మంచాలు వేసుకొని ఉంటున్నారు.

ఏడు పునరావాస కాలనీల్లోనూ మంచినీరు, విద్యుత్తు సౌకర్యం లేక నిర్వాసితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సమీప హోటళ్ల నుంచి భోజనం తెచ్చుకుంటూ రోజులు గడుపుతున్నారు. చిన్నారులు విద్యకు దూరమయ్యారు. నిలువ నీడలేక, తిండికిలేక నిర్వాసితులు రోడ్లపై రోదిస్తుంటే... అధికార నేతలు మాత్రం ప్రాజెక్టుకు జలహారతులు, పూలహారతులు పడుతూ సంబరాల్లో మునిగిపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కన్నెత్తి చూడని మంత్రులు, ఎమ్మెల్యేలు

వేలాది మంది నిర్వాసితులు ఇళ్లూ వాకిళ్లూ వదిలి రాత్రికి రాత్రే బయటకు వచ్చే వాళ్లు ఎలా బతుకుతున్నారు? ఏం తింటున్నారు? అనే ఆలోచన పాలకపక్ష నేతలకు లేకుండా పోయింది. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముందురోజు మంత్రులు నిర్వాసిత కాలనీల్లో పర్యటించి... ప్యాకేజీలు ఇస్తామని, పునరావాస కాలనీల్లో ఇళ్లు కట్టి ఇస్తామని, అన్ని విధాలా ఆదుకుంటామని హామీలు గుప్పించి వారిని ఖాళీ చేయించారు. ప్రాజెక్టును ప్రారంభించి పది రోజులు గడిచినా నిర్వాసితులను ఇప్పుడు పరామర్శించిన పాపాన పోలేదు. ఫీడర్ కాలువ వద్దకు వెళ్లి నీటిని చూడాలని కార్యకర్తలు, అభిమానులకు నాయకులు చెబుతూ అదొక కార్యక్రమంగా పెట్టుకున్నారు. అక్కడకు వెళ్లి ఫొటోలు దిగడం, సోషల్ మీడియాలో పెట్టడం ఇదొక తంతుగా మారింది.

దళితుల పరిస్థితి దయనీయం

పొలాలు లేని దళితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీళ్లంతా తోకపల్లి, కర్నూలు-గుంటూరు రహదారి వైపు వెళ్లిపోయారు. రోజువారీ పనుల కోసం కొందరు పట్టణాలకు వెళుతున్నారని సమాచారం. కొందరు తమ పిల్లలను బంధువుల ఇళ్లకు, మరికొందరు తమతో పాటి పనులకు తీసుకెళ్తున్నారు. ఇలా దళితుల బతుకులు చిన్నాభిన్నమయ్యాయి.

ఏ పనులు చేయాలో తెలియడం లేదు

వ్యవసాయం పోయిందని, సాగు చేసిన పంటలు నీటమునిగాయని నిర్వాసిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మమ్మల్ని ఒత్తిడి చేసి బలవంతంగా బయటకు పంపారని వాపోతున్నారు. తాము ఒక్కసారిగా అన్నీ కోల్పోయామని, ఇప్పుడు చేయాల్సిన వృత్తి, పనులు కూడా మారిపోవాల్సిందేనని, ఏ పనులు చేయాలో తెలియడం లేదని, కూలి పనులు కూడా దొరకడం లేదని కన్నీరుమున్నీరవుతున్నారు.

విలువైన సామగ్రి నీటిపాలు

నా భర్త పేరు బాలకోటయ్య. మాకు ఇద్దరు కొడుకులు, ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమారుడు దర్శనం పెద్ద భాస్కర్ కు మాత్రమే ప్యాకేజీ ఇచ్చారు. చిన్న కుమారుడు దర్శనం చిన్న భాస్కర్, ఆయన కుటుంబంలోని సంతానానికి ప్యాకేజీ అందలేదు. తన ఆరుగురు కుమార్తెలకూ అర్హుల జాబితాలో ఉన్నా ప్యాకేజీ ఇవ్వలేదు. ఇంతలోనే నీటిని విడుదల చేయడంతో ప్రాణభయంతో గ్రామం ఖాళీ చేయక తప్పలేదు. ఆ సమయంలో కట్టుబట్టలు, వంట పాత్రలు మాత్రమే వెంట తెచ్చుకోగలిగాం. విలువైన సామగ్రి అంతా ఇంటిలో ఉండిపోయి నీటిపాలైంది. ఆ సామానంత కొనలాంటే లక్ష రూపాయలకు పైగా వెచ్చించాలి.

- దర్శనం మార్తమ్మ, సుంకేసుల

ఎవరూ పట్టించుకోవడం లేదు

మెడపై కత్తిపెట్టినట్టినట్లు గ్రామాల నుంచి మమ్మల్ని నెట్టేశారు. గ్రామం ఖాళీ చేసి వచ్చాం. మా వంట సామగ్రి కూడా అక్కడే ఉంది. మేం వృద్ధాప్యంలో ఉన్నాం. తోకలపల్లి వద్ద పునరావాస కాలనీలో పరదాల మాటున తలదాచుకుంటున్నాం. విద్యుత్తు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. రాత్రిపూట కటిక నేలపై నిద్రిస్తున్నాం. తమ వైపు ఏ అధికారీ, నాయకుడు కన్నెత్తి చూడడం లేదు. వెలిగొండ ప్రారంభోత్సవం ముందు చెప్పిన మాటలు ఇప్పుడు వినపడటం లేదు. తాగునీటికి సైతం ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు, ప్రభుత్వం ఆదుకుంటుందన్న నమ్మకం కోల్పోయాం. నా కుమార్తె బాల కుమారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందలేదు.

-భూతపాటి సాల్మన్, సుంకేశుల

ప్రాధాన్యతా క్రమంలో పనులు వేగవంతం

- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సంప్రదాయ హస్తకళల వారసత్వ పరిరక్షణ, హస్తకళాకారులకు చేయూతనిచ్చేందుకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తెలిపారు. హస్తకళాకారుల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన మార్కెటింగ్ వసతుల కల్పన ద్వారా మెరుగైన జీవనోపాధి, ఆరోగ్య రక్షణ తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతా క్రమంలో ముందుకు తీసుకెళ్లాలని మంగళవారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

సవర , గిరిజన చిత్రకారుల కోసం పార్వతీపురం మన్యం జిల్లా, సీతంపేట మండలంలో కామన్ ఫెసిలిటీ కోసం స్థల సేకరణ పూర్తి చేయడంతో పాటు వివి గ్రామ్ జి నిధులతో నిర్మాణ పనులు కూడా ప్రారంభించామన్నారు. దీంతో పాటు అన్నమయ్య జిల్లా మదనపల్లి బంజారా బ్యాగ్ కళాకారులు, అనంతపురం జిల్లా కురుగుంట్ల అరటినారు కళాకారులు, పెడన పెన్ కలంకారీ కళాకారుల కోసం ఏర్పాటు చేయనున్న కమ్యూనిటీ సెంటర్ స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

ద్వితీయ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక తగ్గింపుతో..



ప్రియతమ నేతకు అక్షర నివాళి
రూ. 225/-
కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయం, లక్ష్యం తెలిపేందుకు ఆయన్ని స్మరించుకుంటూ వేసినదే ఈ అక్షర నివాళి పుస్తకం.

PSBH
సీతారాం ఏచూరి
ఓ సోషలిస్టు ఆచరణ పథం
ప్రథమ వర్ధంతి సందర్భంగా
సీతారాం ఏచూరి ముఖ్య రచనలు
రూ. 200/-



ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోర్ నెం. 27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

పేదల సాగు భూములకు రక్షణ కల్పించాలి

- పంగిడిగూడెం సీలింగ్ భూముల సాగుదారులకు పట్టాలు, పాస్‌బుక్కులు ఇవ్వాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెంలో సీలింగ్ భూములను సాగు చేస్తున్న పేదలకు ప్రభుత్వం పట్టాలు, పాస్‌బుక్కులు మంజూరు చేసి, వారి సాగు భూములకు రక్షణ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలు ర్యాలీగా పంట భూములకు చేరుకుని, వారు సాగు చేస్తున్న భూముల్లో ఎరువులు చల్లి పంటను స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చట్టాలు అందరికీ సమానంగా వర్తిస్తాయని చెబుతున్న ప్రభుత్వం, సీలింగ్ భూములను సాగు చేసుకుంటున్న పేదల విషయంలో మాత్రం భిన్నంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సీలింగ్ చట్టం ప్రకారం భూమిలేని పేదలు భూములను సాగు చేసుకుంటే వారిపై అక్రమ కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. 15 ఏళ్లుగా పేదలు భూముల కోసం పోరాడుతున్నారని, గత ఐదేళ్లుగా ఆయా భూముల్లో పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. పేదలు సాగు చేస్తున్న భూములకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖపై ఉందన్నారు. సర్వే నంబర్ 215/3లో సుమారు 32 ఎకరాల సీలింగ్ భూములను పేదలు సాగు చేస్తున్నారని, అందులో సుమారు ఆరున్నర ఎకరాల్లో భూస్వాములు ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ అధికారులు స్పందించాల్సిన సమయంలో పోలీసులు జోక్యం చేసుకోవడం సరికాదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ అన్యాక్రాంతమైన సీలింగ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని కోరారు. పంగిడిగూడెంలో మిగిలి ఉన్న సీలింగ్ భూములను పేదలకు పంపిణీ చేసే వరకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.జీవరత్నం, స్థానిక నాయకులు ఎం.బాలరాజు, కె.సుబ్బారావు, జి.బాలయ్య, జి.మరియమ్మ, ఎ.కాంతమ్మ, ఎం.కుమారి, ఎస్.నాగమణి, డి.రాజు, వి.సురేష్, ఎం.రత్నకుమారి తదితరులతో పాటు సుమారు వంద మంది పేదలు పాల్గొన్నారు.

పేదలు సాగు చేసుకుంటున్న భూమిలో మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు

గోపి మృతికి కారణమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

- బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు ప్రభుత్వ సాయం అందించాలి
- మందకృష్ణ డిమాండ్

ప్రజాశక్తి - తాడికొండ (గుంటూరు జిల్లా)

గోపి భార్య జ్యోతి నుండి వివరాలు అడిగి తెలుసుకుంటున్న మంద కృష్ణ మాదిగ

గుంటూరు జిల్లా తాడికొండ మండలంలోని పొన్నెకల్లు గ్రామానికి చెందిన దళిత యువకుడు చీకటి గోపి మృతికి కారణమైన తాడికొండ సిఐ, ఎస్ఐ, సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, గోపి కుటుంబానికి ప్రభుత్వం రూ.25 లక్షలు సాయం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. పొన్నెకల్లు గ్రామంలోని గోపి కుటుంబాన్ని ఆయన మంగళవారం పరామర్శించారు. అనంతరం మీడియాతో మందకృష్ణ మాట్లాడుతూ పూర్తి ఆరోగ్యవంతుడైన గోపిని దొంగతనం నెపంతో తీవ్రంగా కొట్టడంతోనే ఆస్పత్రిపాలై మృతి చెందారని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు లేకుండా గోపిని, మరో ఇద్దరిని పోలీసులు అక్రమంగా నిర్బంధించి, రెండు రోజులు చిత్రహింసలు పెట్టారని అన్నారు. పోలీసులపై హత్యానేరం కేసు, ఎస్‌సి, ఎస్‌టి యాక్ట్ కింద కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒక సిఐ మీద వచ్చిన ఆరోపణకు మరో సిఐ విచారణ చేస్తారా అంటూ ప్రశ్నించారు. గోపి కేసు విచారణకు ఐపిఎస్ అధికారితో స్పెషల్ సిట్ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టిల మీద దాడులు, అవమానాలు, హత్యలు, అత్యాచారాలు జరిగినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హోంమంత్రి అనిత మరింత వేగవంతంగా స్పందించాలని సత్వరమే న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ చైర్మన్ ముస్సంగి నాగరాజు మాదిగ, విశ్వనాథ్ మాదిగ, గుంటూరు జిల్లా ఇంచార్జ్ కోట దానియేలు మాదిగ పాల్గొన్నారు.

పింఛన్లకు ని'బంధనాల'పై డప్పు కళాకారులు, చర్మకారుల ధర్నా

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

తమకు పింఛన్ల కోసం గుర్తింపు కార్డులు, వివిధ సర్టిఫికెట్లతో కాకుండా సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతూ డప్పు కళాకారులు, చర్మకారులు మంగళవారం ధర్నా చేశారు. అనంతపురం సోషల్ వెల్ఫేర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ ఆందోళనలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఓ.నల్లప్ప మాట్లాడారు. సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా సర్టిఫికెట్ తప్పనిసరి అని చెప్పి పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న డప్పు కళాకారులు, చర్మకారులకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. డప్పు కళాకారుల గుర్తింపు కార్డు ఉన్నప్పటికీ తప్పనిసరిగా సాంఘిక సంక్షేమ శాఖ ధ్రువీకరణ పత్రం ఇవ్వాలనే పేరుతో కొన్ని సచివాలయాల్లో దరఖాస్తులు నమోదు చేయడం లేదన్నారు. తక్షణం ఈ నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు గడువును కూడా ఈ నెలాఖరు వరకు పెంచాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి స్పందిస్తూ డప్పు కళాకారులు, చర్మకారులకు గుర్తింపు కార్డులతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకోవడానికి అనుమతిస్తున్నామని, సెల్ఫ్ డిక్లరేషన్ ఆధారంగా దరఖాస్తు చేసుకునేలా వెంటనే ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో, నాయకులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సంక్షేమ సంఘం నాయకులు ఎల్లన్న, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేష్, ఎం.గంగాధర్, జిల్లా నాయకులు రాజా, నాగేంద్రతో పాటు డప్పు కళాకారులు, చర్మకారులు పాల్గొన్నారు.

ధర్నా సందర్భంగా మాట్లాడుతున్న నల్లప్ప

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు
సంఖ్య: 07/2026-27 తేది: 03.09.2026
పని వివరములు: తిరుపతి జిల్లా-చిన్నగొట్టిగల్లు, చంద్రగిరి మరియు రామచంద్రాపురం మండలాల ముందు కాలువ మెరుగుపరచుట మరియు ... 16 పనుల విలువ రూ.59.88 లక్షలు. బిడ్లు స్వీకరించు ఆఖరు తేది: 15.09.2026 (15 గం.లకు), 22.09.2026 (1 వరకి) వివరాలకు సంప్రదించగలరు. ఫోన్ నెం: 9885013535.
DIPRNo: 21379/CL/ADVT/1/1/2021-22
సం/-కార్యనిర్వాహక ఇంజనీర్, తిరుపతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజారోగ్య మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
సంఖ్య 03 to 04/M/DB/TO/BDVL-SAC/STP/2026 తేది. 05.09.2026
... ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ కింద ... అంచనా విలువ 2 పనులకు రూ.65.00 లక్షలు. టెండర్ ప్రారంభ తేది: 09.09.2026, సాయంత్రం 4:30 గంటలకు. మరిన్ని వివరాల కోసం www.apeprocurement.gov.in ను సందర్శించండి. ఫోన్ నెం. 9666340103.
DIPRNo: 21384/CL/ADVT/1/1/2021-22

equitas
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం : నెం. 769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్నా సాలై, చెన్నై-600002. ఫోన్: 044-42995000, 044-42995050
స్థిరాస్థి అమ్మకం కొరకు విక్రయ నోటీసు
[illegible]

రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల పేరు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరణతో కూడిన ఖాతా పేరు	రిజర్వు ధర / ఇ.ఎమ్.డి / బిడ్ పెంపు ధర	వేలం తేది మరియు సమయం	లోన్ / మొత్తం బకాయిలు
[illegible] అంచన్‌ నివాసం: ... అంధ్రప్రదేశ్ - 524240	[illegible]	Rs.1029000 / Rs.102900 / Rs.10,000	15.10.2026 ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు	లోన్ అకౌంట్ నెం.: 700010327276 [illegible]

[illegible] www. Equitasbank.com & https://www.bankeauctions.com [illegible]
తేది - 09.09.2026, ప్రదేశం - నెల్లూరు
అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ICICI Bank
స్వాధీనతా నోటీసు
శాఖ కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, ప్రైమ్ ఐసిఎల్, ... బెంగళూరు-560068
[illegible]

క్ర. సం	రుణగ్రహీతలు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/స్వాధీనం తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	[illegible] 238605000365/ 238655000003	[illegible] ... 03 సెప్టెంబర్ 2026.	January 11, 2024 Rs. 26,66,903.00/-	ప్రకాశం

తేది : సెప్టెంబర్ 09, 2026
ప్రదేశం : ప్రకాశం
అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

homefirst
Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC20703 Website:homefirstindia.com
Ph: 180030008425 Email ID:loanfirst@homefirstindia.com
స్వాధీనతా నోటీసు
[illegible]

క్ర. సం.	రుణగ్రహీతలు/ హామీదారుల పేరు	తనఖా ఆస్తి వివరణ	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి మొత్తం బకాయి (రూ.లో)	స్వాధీనతా తేది
1.	[illegible]	[illegible]	04-07-2026	16,44,620	05-09-2026

[illegible]
తేది : 09-09-2026
ప్రదేశం : ఒంగోలు
సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

HDFC BANK
We understand your world
రిజిస్టర్ కార్యాలయం : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (పశ్చిమం), ముంబయి-400013 మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, I-థింక్ టెక్నో క్యాంపస్, కంజూర్ మార్గ్ (తూర్పు), ముంబై-400042 వద్ద ఉన్న రిటైల్ పోర్ట్‌ఫోలియో నిర్వహణా కార్యాలయం ఒకటి.
[illegible]

క్ర. సం.	లోన్ ఖాతా నెం.	రుణగ్రహీత పేరు	06 సెప్టెంబర్, 2026 నాటికి బకాయి మొత్తం	విక్రయ నోటీసు తేది
1	XXXXXXXXXX0405	[illegible]	11,682.65	07-09-2026
2	XXXXXXXXXX0271	[illegible]	3,976.07	07-09-2026
3	XXXXXXXXXX1937	[illegible]	7,761.30	07-09-2026
4	XXXXXXXXXX3249	[illegible]	5,95,633.80	07-09-2026
5	XXXXXXXXXX4562	[illegible]	6,400.19	07-09-2026
6	XXXXXXXXXX0062	[illegible]	31,549.77	07-09-2026
7	XXXXXXXXXX7940	[illegible]	5,97,627.00	07-09-2026
8	XXXXXXXXXX6241	[illegible]	12,69,576.67	07-09-2026
9	XXXXXXXXXX7946	[illegible]	19,46,361.68	07-09-2026
10	XXXXXXXXXX9151	[illegible]	9,97,385.30	07-09-2026
11	XXXXXXXXXX8448	[illegible]	16,463.00	07-09-2026
12	XXXXXXXXXX8541	[illegible]	9,055.48	07-09-2026
13	XXXXXXXXXX3272	[illegible]	3,987.84	07-09-2026
14	XXXXXXXXXX1981	[illegible]	2,60,941.21	07-09-2026
15	XXXXXXXXXX5283	[illegible]	7,527.83	07-09-2026
16	XXXXXXXXXX9852	[illegible]	88,794.64	07-09-2026
17	XXXXXXXXXX0538	[illegible]	53,424.00	07-09-2026
18	XXXXXXXXXX3756	[illegible]	6,19,970.58	07-09-2026
19	XXXXXXXXXX5620	[illegible]	6,19,375.51	07-09-2026
20	XXXXXXXXXX5529	[illegible]	5,02,505.00	07-09-2026
21	XXXXXXXXXX3864	[illegible]	10,50,659.76	07-09-2026
22	XXXXXXXXXX3713	[illegible]	1,15,179.29	07-09-2026
23	XXXXXXXXXX1397	[illegible]	10,06,213.29	07-09-2026
24	XXXXXXXXXX3445	[illegible]	3,29,126.90	07-09-2026
25	XXXXXXXXXX2880	[illegible]	2,20,719.24	07-09-2026
26	XXXXXXXXXX2396	[illegible]	3,20,055.92	07-09-2026
27	XXXXXXXXXX0153	[illegible]	20,15,773.63	07-09-2026
28	XXXXXXXXXX4752	[illegible]	2,29,611.22	07-09-2026
29	XXXXXXXXXX2257	[illegible]	20,15,430.71	07-09-2026
30	XXXXXXXXXX8754	[illegible]	3,27,010.47	07-09-2026
31	XXXXXXXXXX6863	[illegible]	5,85,941.16	07-09-2026
32	XXXXXXXXXX2984	[illegible]	12,08,976.08	07-09-2026
33	XXXXXXXXXX2056	[illegible]	2,07,019.88	07-09-2026
34	XXXXXXXXXX5479	[illegible]	9,86,288.17	07-09-2026
35	XXXXXXXXXX7599	[illegible]	210.40	07-09-2026
36	XXXXXXXXXX7195	[illegible]	2,21,414.47	07-09-2026
37	XXXXXXXXXX8470	[illegible]	1,02,113.52	07-09-2026
38	XXXXXXXXXX3415	[illegible]	11,677.94	07-09-2026
39	XXXXXXXXXX4955	[illegible]	6,13,478.29	07-09-2026
40	XXXXXXXXXX2306	[illegible]	5,76,994.07	07-09-2026
41	XXXXXXXXXX1678	[illegible]	9,49,737.00	07-09-2026
42	XXXXXXXXXX3806	[illegible]	246.82	07-09-2026
43	XXXXXXXXXX1523	[illegible]	2,47,505.83	07-09-2026
44	XXXXXXXXXX8574	[illegible]	4,88,616.40	07-09-2026
45	XXXXXXXXXX3163	[illegible]	2,17,893.00	07-09-2026
46	XXXXXXXXXX7607	[illegible]	3,11,935.82	07-09-2026
47	XXXXXXXXXX5531	[illegible]	1,290.82	07-09-2026
48	XXXXXXXXXX4512	[illegible]	31,512.50	07-09-2026
49	XXXXXXXXXX3579	[illegible]	7,80,945.82	07-09-2026
50	XXXXXXXXXX1750	[illegible]	1,707.82	07-09-2026
51	XXXXXXXXXX4661	[illegible]	1,108.82	07-09-2026
52	XXXXXXXXXX0919	[illegible]	42,257.54	07-09-2026
53	XXXXXXXXXX0033	[illegible]	4,29,354.82	07-09-2026
54	XXXXXXXXXX0513	[illegible]	2,10,884.82	07-09-2026

తేది : 09.09.2026
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
సం/- హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.